


# నిను వీడి అందుకే వెళ్తున్నా

కె. గణపతిరాజు

"శంకరం."

ఆ రోజు ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో వైజాగ్ పోర్ట్ స్టాల్ దగ్గర నిలబడి పూర్వం నేను పని చేసిన ఓ హెచ్.పి. ఎక్స్‌టెన్షన్ స్కీము పరిశీలిస్తుండగా మెత్తగా ఎవరో నన్ను స్పృశించినట్టు ఉలిక్కిపడి పక్కకు చూశాను.

వసంత!

ఒకనాడు నన్ను మురిపించి, ప్రపంచాన్నే మరిపించి దగా చేసి దూరంగా జరిగి పోయిన ప్రియురాలు—కాదు నయ వంచకి.

ఉద్వేగంతో కాదు, ఉద్రేకంతో నా గుండెలు మండిపోసాగాయి.

"బాగున్నావా?"

వసంత కంఠం వింటే వేయి జల తరంగిణులు విన్నట్టు జలదరించి పోయేవాడిని ఒకనాడు. అదే కంఠం గుండెల్ని గాయం చేయగల గునపం దెబ్బలా వినబడింది ఈనాడు.

ఒకనాడు వసంత సమక్షంలో కోటి వసంతాల ఆనందాన్ని చవి చూసిన నా మనసు, ఆరని చిచ్చు రగిల్చి అర్ధాంతరంగా వెళ్ళి పోయిన వసంత మళ్ళీ కనపడడంతో కార్చిచ్చు మధ్య కొట్టుకునే శలభంలా వూగిసలాడింది.

అయినా తమాయించుకున్నాను. . .

"మాటాడవేం శంకర్?"

ఏం మాటాడను? ఆనాడు నువ్వు కొట్టిన దెబ్బతో గొంతు పూడుకు పోయింది.

"ఓ మొద్దబ్బాయి! నిన్నే"

ఏం వానట్టుగా ఎంత సహజంగా నటిస్తోంది.

"ఇన్నేళ్ళ తర్వాత ఇంత హఠాత్తుగా నువ్వు కనపడేసరికి ఇది కలో, నిజమో తేల్చుకునే సరికి ఇంత టైమైంది."

తదేకంగా నా కళ్ళల్లోకి చూస్తున్న వసంతకు తృప్తినిచ్చే ముఖ కవళికల్ని కనబరుస్తూ బయటకు నడిచాను.

వసంత వెనకనే నడుస్తున్న అయిదారేళ్ళ పాప ఎవరమ్మా అని నేను ఆలోచించనూ లేదు. అడగనూ లేను.

అప్పటికంటే నిండుగా, హుందాగా కనబడుతున్న వసంత అందాన్ని అప్పటిలా ఆరాధించాలనిపించటం లేదు. అవకాశం వస్తే, కాదు అవకాశం చూసుకుని తను కొట్టిన దెబ్బకు జవాబు చెప్పాలని ఉంది.

"మనం విడిపోయి ఆరేళ్ళయ్యిందనుకుంటా."

అవును. గుడ్డిగా నిన్ను ఆరాధించిన నా గుండె

గాయమై ఆరేళ్ళయ్యింది.

"ఆ రోజుల్ని తలచుకుంటుంటే ఇప్పటికీ భలే గమ్మత్తుగా ఉంటుంది," ఆమె కళ్ళలో అదే మత్తు.

"ప్రపంచంలోని ఉద్గ్రంథాలన్నింటినీ అర్థం చేసుకోవడం సులభమే కాని అందమైన ఆడదాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవటం మాత్రం అతి కష్టం" అన్న షేక్స్పియర్ మాటలు గుర్తుకొచ్చాయి.

జరిగిందానికి మాత్రం పశ్చాత్తాపపడటం కాని, సంజాయిషీ ఇవ్వాలని ప్రయత్నించటం కాని చేయని వసంతను చూస్తుంటే నాకెంతో ఉద్రేకంగా ఉంది.

ఆవేశంతో ఆపాదమస్తకం కంపించిపోతున్న నేను ఆలోచిస్తూనే ఒక హోటల్‌లోకి దారి తీసి ఫామిలీ రూమ్‌లో కూర్చున్నాను.

నా ఎదురుగా కూర్చున్న వసంతకేసి సూటిగా చూశాను.

నా కళ్ళలో ఎటువంటి భావాన్ని చూడగలిగిందో గాని వసంత మాటలు ఆపి గభాలున తల వంచుకుంది.

నాలోని అలజడిని అర్థం చేసుకుంటున్నదేమో అన్న ఆలోచన కలగ్గానే ముఖంలోని రంగులు మార్చుకోటానికి విఫలప్రయత్నం చేశాను.

వసంత వెంటనే నవ్వు గుర్తిస్తే నా ప్లానంతా అప్‌సెట్టవుతుంది.

"ఈ పాప..." వాతావరణాన్ని తేలిగ్గా మారుస్తూ క్యాజువల్‌గా అడిగాను.

"మా పాపే"

"మా వారు..."

"డిఫెన్సులో ఉన్నారు లెఫ్టినెంటుగా. పాప చదువుకోసమని ఇక్కడే ఉంటున్నాను."

సర్వర్ కాఫీ తెచ్చేవరకు మా మధ్య గంభీరమైన నిశ్శబ్దం రాజ్యం చేసింది.

"మొత్తానికి సుఖంగానే ఉన్నావన్నమాట.." కాఫీ సిప్ చేస్తూ అడిగాను. సుఖంగా ఉండకపోతే బాగుణ్ను అన్న అసూయలాటి ఊహతో.

"నీ దయ వల్ల"

అవును నా దయే. లేకపోతే ఏనాడో నలుగురి మధ్య నవ్వుల పాలై పోయేదానివి నేనే గనక తలచుకుని ఉంటే.

"ఏం చేస్తున్నావ్?"

"ఇక్కడే ఒక బాంకులో ఆఫీసరుగా ఉంటున్నాను"

వసంత కూడా అసూయపడాలని వాస్తవాన్ని హెచ్చించి ఒక అబద్ధం ఆడాను.

"పిల్లలా?"

అది హోటల్ రూమ్ కాకపోతే వసంతని వస్త్రాపహరణ చేసేవాడ్నేమో కానీ తమాయించుకున్నాను.

ఆనాడు నువ్వు చేసిన మోసంతో మొత్తం ఆడజాతి అంటేనే అసహ్యం వేసింది. పెళ్ళే చేసుకోని నాకు పిల్లలెలా పుడతారు అని అనలేదు, "ఇంకా పెళ్ళి కాందే" అని సాధారణంగా అన్నా నాకు తెలియకుండానే నా గొంతు వణికింది.

"ఇంకా? అదేం"

హు నీకు తెలీదు పెళ్ళి కాగానే పాత ప్రియుడిని అంత తేలిగ్గా ఎలా మర్చిపోగలిగావు?

"పూర్తిగా" యథాలాపంగా అన్నాను.

"అంటే నచ్చిన అమ్మాయి దొరక్క..."

"నేను మెచ్చిన అమ్మాయి నాకు అందక, దొరికిన అమ్మాయి నాకు నచ్చక"

తీక్షణమైన నా చూపులవాడికి తట్టుకోలేని దాన్లా తలవంచుకుంది.

"నువ్వు కావాలనుకుంటే నిన్నే అమ్మాయి దూరం చేసుకోలేదు నానీ"

వసంత వున్నప్పుడు ముద్దుగా నానీ అని పిలిచేది, హఠాత్తుగా మళ్ళీ అలా పిలవడంతో క్షణంసేపు పరవశత్వంలో తేలిపోయాను

కాని నేనున్నది భ్రమలాంటి వాస్తవం అని గుర్తుకు రాగానే బాధగా కణతలు నొక్కుకున్నాను

"వెళ్దామా?"

ముఖంలోని నీలి నీడలు కనపడకుండా వసంత చేస్తున్న విఫల ప్రయత్నం సునాయాసంగానే గుర్తించగలిగాను.

తనే బలవంతంగా బిల్లు పే చేసింది.

## నక్షత్రాలులేని నగరం

రోడ్లు నిరంతరం మనుషుల్ని
పూస్తాయి.
కళ్ళనీ, కలల్నీ నింపుకొని
బస్సు ఒక మహాస్వప్నంలా సాగుతుంది
సినిమా హాళ్ళు
మధ్యాహ్నం పూట
సిమ్లా చల్లదనాన్ని దిగుమతి చేస్తాయి.
సాయంత్రం
హుస్సేనుసాగర జల మైదానంలో
సూర్యుడు
ఎర్రద్దకం చీరెలు ఆరేస్తుంటాడు.
ప్రతి బొడ్డుచీర పిల్లా
నిన్నే చూసి నవ్వినట్టుంటుంది.
నియాన్ లైట్ల నిషాలో
వాహనాలు దోగుతూ వెళుతూంటాయి.
కాని పార్
జేబులో నక్షత్రాలు లేకుంటే
ఈ నగరం నీ మొగమైనా చూడదు
చౌరస్తాల్లో
శిలా విగ్రహాలు సైతం
వేళ్ళు చూపిస్తూ
వెళ్ళగొడతాయి.

- ఎన్. గోపి

వస్తూ ఉండమని చెప్పి గోల్కొండ హాస్పిటల్లో ఉన్న తన ఇంటి అడ్రసు ఇచ్చింది.

కల్లోలభరితమైన మనసుతో ఇంటికి చేరుకున్నాను.

గడచిన రాత్రి గడచిన జీవితాన్ని గుర్తు చేస్తూ, మాసని గుండె గాయాన్ని మరింత రేపుతుంటే ఓడిపోయిన వాడిలా ఉండిపోయాను.

వసంత అప్పుడు వైజాగ్‌లో ఉండేది. అక్కా బావల దగ్గర ఉంటూ ఏ. వి. ఎన్. కాలేజీలో బియ్యే చదువుతుండేది.

అదే కాలేజీలో చదువుతున్న నేను వసంతవాళ్ళు ఉంటున్న ఇంటికి సమీపంలో ఉండటమే కాకుండా, రచయితగా కొద్దిపాటి పేరు కూడా ఉండడంతో సునాయాసంగానే పరిచయమైంది.

పరిచయం ప్రేమగా మారింది.

అందమైన సముద్ర తీరంలో వసంత ఒడిలో ఎన్నో అందమైన సాయంకాలాలు గడిపేశాను.

శాంతి ఆశ్రమం చెట్ల నీడలో, విశాలమైన ఇసుక తిన్నెల్లో పిచ్చి గీతలు గీస్తూ ఎన్నో బాసలు చేసుకున్నాం. సరుగుడు చెట్ల సంగీతం వింటూ భవిష్యత్తు గురించి ఎన్నో ప్రణాళికలు వేసుకున్నాం.

పిల్ల కెరటాలు పాదాలను తాకుతుంటే అర మోడ్పు కన్నులతో నన్నల్లుకు పోయి పరవశత్వంలో ఎన్నో ప్రమాణాలు చేసింది.

అంతా మేం పెళ్ళి చేసుకుంటామనుకున్నారు. ప్రణయ జీవులమని ముక్తకంఠంతో మమ్మల్ని ఆశీర్వదించారు.

పంచరంగుల జీవితం హఠాత్తుగా వూహించని మలుపు తిరగడంతో పులి పంజా దెబ్బ తిన్న పసివాడిలా అయి పోయాను.

నేను లేని జీవితాన్ని వూహించుకోలేనని ఎన్నో బాసలు చేసిన వసంత హఠాత్తుగా వైజాగ్ వదిలి వెళ్ళి పోయింది.

వెళ్ళిపోతూ ఒక చిన్న ఉత్తరం మాత్రం రాసింది.

ఏమీ సరిగ్గా తెలీని వయస్సులో ఎన్నెన్నో బాసలు చేసుకుంటు టాం. జస్ట్ ఇట్స్ ఏ థ్రిల్. మరిచిపో అంతా మరిచి, మిగిలిన నీ జీవితాన్ని చక్కదిద్దుకో దొరికిన ఆలంబనంతో నేను దూరంగా వెళ్ళి పోతున్నాను. నువ్వు నన్ను ద్వేషించినా అభ్యంతరం పెట్టను.

అంతే నిద్రలేని రాత్రులు.. భయంకరమైన ఒంటరి తనం.

వెక్కిరిస్తున్న పరిసరాలు.

ఎన్నో కబుర్లు చెప్పి కనుమరుగైన వసంతపై కసి, ద్వేషం

ఇన్నేళ్ళ తర్వాత, మళ్ళీ

ఉడుకు నెత్తురు వెర్రి ఆవేశంతో ఉడుకెత్తి పోతుంటే ఏదో నిర్ణయానికి వచ్చిన వాడిలా తెల్లవారు జామున బలవంతంగా కళ్ళు మూసే ప్రయత్నం చేశాను.

• • •

బార్‌లో నుంచి బయటకొచ్చేసరికి రాత్రి పదిన్నరైంది.

రెప్పలు భారంగా వాలిపోతున్నాయి.

తూలుకుంటూ ముందుకి నడిచాను.

బాగా పరిచయమున్న గోల్కొండ హాస్పిటల్లో వసంత చెప్పిన గుర్తుల్ని పట్టి అతి సునాయాసంగా ఆమె ఉంటున్న ఇంటిని గుర్తించ గలిగాను.

తలుపు తెరిచిన వసంత నన్ను పరిస్థితిలో అంత రాత్రప్పుడు వూహించలేనిదానిలా విభ్రాంతురాలై కొన్ని క్షణాలు అలాగే నిలబడి పోయింది.

తలంటు స్నానం చేసినట్టున్న వసంత కురులు చెదురుతున్నట్టుగా గాలికి రెపరెపలాడుతున్నాయి.

అందమైన వసంత శరీరం నాలోని దాహాన్ని ఉధృతం చేస్తుంటే అలసటగా లోపలికి నడిచి ఒక ఈజీ ఛెయిర్‌లో కూలబడ్డాను.

ఇంత రాత్రివేళ ఏమిటీ రాక అన్నట్టుగా నిలదీస్తున్న వసంత చూపుల్ని తప్పించుకుంటూ "ఇంకా నిద్ర పోలేదా" అలజడిని కనపడనివ్వకుండా అతి సివాల్యంగా అడిగాను.

"నువ్వు తాగుతున్నావన్నమాట!"

వసంత గొంతులోని జీర నన్ను కొద్దిగా విచలితుణ్ని చేసిన మాట నిజం.

గుండెల్ని కాలుస్తున్న కసి వసంతని ఒడించాలన్న సంకల్పం జారి పోతున్న నా నిర్ణయానికి వూపిరి నింపి వెన్ను తట్టడం మొదలు పెట్టాయి.

"ఎప్పుడో ఒకసారి."

తప్పు చేసినవాడిలా తల వంచాను. కాదు అలా నటించాను.

"చూడు శంకర్! తాగడం పతనమా? తాగాలని అనుకోవడం పతనమా?"

నరేదో చర్చకు నాందిలా నిననద్దు వసంత కంట ఆడదాన్ని తాకాలనుకోవడం నేరమా? తాను ఆడదాన్ని కోరడం ఘోరమా" అని ప్రశ్నించి నట్టుగా అనిపించి తువ్వంగా నవ్వాను.

"క్షమించు నానీ. నువ్వలా నవ్వకు. జీవంలేని అలాంటి నవ్వంటే నాకు భయం."

నెమ్మదిగా నా చేతిని నిమురుతూ అన్న వసంత చెమర్చిన కళ్ళు నాలో కొద్దిపాటి సంచలనాన్ని రేపినా ఒడిపోకూడదని నిర్ణయించుకున్నాను.

"నువ్వు నాకు మిగిల్చింది జీవంలేని నవ్వు గుండెల్ని కాల్చే గుబులుగా వసంతా!"

అలా అంటే వసంత బాధపడుతుందన్న భయం,

వసంత కన్నీళ్ళు చూస్తే కరిగిపోతానన్న భీతి, అందుకే నిర్లిప్తంగా పెదవిని లాక్కున్నాను.

"నానీ! నేనంటే నీకు చాలా కోపంగా ఉంది కదూ!"

దుఃఖాన్నాపుకోవాలని వసంత చేస్తున్న ప్రయత్నాన్ని గుర్తించడం నాకు కష్టం కాలేదు.

అలా చూస్తూ భరించలేని నేను ఎక్కడ ఓదార్చాల్సి వస్తుందో నన్న ఆలోచనతో వెనక్కి జారగిలబడి బలవంతంగా కళ్ళు మూసుకున్నాను.

అంతరంగంలో ఏదో అలికిడి, ఉద్వేగం

'ఏన్నేదో చెయ్యాలని, అంతా కోల్పోయిన తను తన్నెడుకిలా అన్యాయం చేశావని నన్ను నిలదీస్తే నిశ్చలంగా నవ్వుతూ వెళ్ళాలనుకుంటే ఏమిటి నేనెందుకిలా తడబడిపోతున్నాను!'

ఆ నిశ్శబ్ద నీరవ వాతావరణంలో అస్పష్టంగా



చిత్రం — శ. గోపాలరావు ( పెన్నేకల్లు )

వినిపిస్తున్న వసంత రోదన దారుణంగా దోచబడిన స్త్రీ ఆర్తనాదంలా ఉంది.

లేదు. ఈ మొదటి కన్నీళ్ళకు నేను కరగిపోను.

నేను సగాత్రం ఎన్ని రాత్రులు గుండెలవిసేలా ఏడవ లేదు.

ఇలాగే కదలకుండా పడుకుంటాను.

కొంచెం సత్తువలో నిద్రలోకి జారిపోయానన్న వూహ కలిగిన వసంత నన్ను బలవంతంగా ఇంటికి పంపే ప్రయత్నం చేయకుండా ఏమీ కాదన్న ధైర్యంతో వెళ్ళి పడుకుంటుంది.

అప్పుడు. . .అవమానం నీడ పడి అనాడు నన్ను వంచించినదానికి పరిహారంగా పలితని చేయాలి. కాటేసిన ఈ రాత్రి వసంత జీవితాన్ని కాటి కావలలోకి తోసేయ్యాలి. అంతే! నా నిర్ణయం మారదు.

దృఢసంకల్పంతో అలాగే ఉండిపోయాను.

నిమిషాలు గడుస్తున్నాయి.

నిషాలో కళ్ళు మూసుకుపోతున్నా బలవంతంగా నిద్రలోకి జారి పోకుండా ఉండాలని ప్రయత్నిస్తున్నాను.

"నానీ"

కొన్ని నిముషాల మౌనం తర్వాత వసంత పిలిచింది

సుషుప్తిలో ఉన్నట్టుగా ఉండిపోయాను.

నెమ్మదిగా నా భుజం, చేయి పట్టుకుని నన్ను పైకి లేవ దీసింది. నా భారాన్నంతా మోస్తూ బెడ్ రూమ్ లోనికి నడిపించి కాట్‌పై పడుకో బెట్టింది.

ఏమిటి? ఏమిటిలా జరుగుతోంది. షాక్ తిన్నట్టయింది నాకు.

కాట్‌పై ఒక పక్కగా వసంత కాళ్ళురు ఆద మూరిచి నిద్రపోతోంది.

ఏదీ గుర్తు లేనివాడిలా అలా పడుకుని ఉండి



పోయాను.

బయటికి పంపిస్తుందనుకున్న వసంత బెడ్ రూమ్‌లోనికి తీసుకొచ్చింది. నాట్ బాడ్ ప్లాను ప్రయోజనకరంగానే ఉంది.

తప్పకుండా నేను గెలుస్తాను.

గెలిచి తీరాలి.

వసంత బయటకు వెళ్ళినట్టయింది. పైకి లేవాలనుకున్న నేను—పాప నాపై కాలు వేయడంతో ఆగి పోయాను.

తరువాత అనుకున్న కార్యక్రమాన్ని ఎలా అమలు పర్చాలా అని ఆలోచిస్తుంటే వసంత గదిలోకి వచ్చింది.

ఏం చేస్తుందా అని అలాగే నిద్ర పోతున్నట్టు నటించాను.

నా పాదాలకు తలానించి నేలపైనే కూర్చుంది.

ఏమిటిది? ఏం జరుగుతోంది?

వసంత కన్నీళ్ళతో నా పాదాలు తడిసిపోతున్నాయి.

వసంతా! ఏమైంది నీకు? ఎందుకా కన్నీరు? ఏదో చేయాలని వచ్చిన నేనెందుకిలా వోడిపోతున్నాను!

పెళ్ళయిన ఆడదానివి. పరాయి పురుషుడ్ని తల పోయకుండా ఏమిటిలా ప్రవర్తిస్తున్నావు?

నన్ను కాదని వెళ్ళిన నీ జీవితంలో సుఖ శాంతి లేదా?

ఆవేశంగా లేపాలని, లేచి అంతా అడగాలని, అడిగి అక్కున చేర్చుకుని వోదార్చాలనీ అనిపించింది.

కాని నేను కదలలేదు.

కదిలితే కలలాంటి ఈ వాస్తవం చెదిరిపోతుంది.

నా బాధా పరితప్త హృదయంపై చన్నీటిని చిలుకుతున్న ఈ సన్నివేశం చెదిరిపోతుంది.

వసంత వంచకి కాదు. అనివార్య కారణాలలో నాకు అందకుండా పోయిందన్న ఆత్మతృప్తి అంతమై పోతుంది.

అలా ఏడవనీ! ఏడుస్తూ తన గుండెల బరువును తీర్చుకోనీ

తన కన్నీటితో నా గుండె మంటలనార్పనీ!

తృప్తిగా నిద్రలోకి జారిపోయాను.

వసంతపై మరో ఉద్దేశంతో వచ్చిన నేను కారుణ్య భావంతో, నిద్రలేచిన మానవత్వంతో ఇంటికి వచ్చాను.

వచ్చేటప్పుడు ఏం జరగబట్టినా వీడ్కోలు చెప్పిన వసంత రూపం 'నిండు నూరేళ్ళు నిత్య సుమంగళిగా ఉండ' మని ఆశీర్వదించగల నిబ్బరాన్ని నిశ్చలత్వాన్ని ఇచ్చింది.

షర్టు విప్పి హేంగరుకు తగిలిస్తున్న నేను జేబులోని కవరును తీసి యధాలాపంగా అందులోకి చూశాను.

'నానీ!'

ఉత్తరం ఎవరు రాశారో గ్రహించిన నేను ఆత్రుతగా చదవటం మొదలు పెట్టాను.

'నీ సమక్షంలో ఎన్నో చెప్పాలని ఎంతో వోదార్పు పొందాలనీ అనుకున్నా ఆనాడు నీతో మాటమాత్రం చెప్పకుండా నీకు దూరమైన నా పొరపాటు గుర్తు వచ్చి ధైర్యం చెయ్యలేక పోయాను.

జీవితమంతా నీతోనే వూహించుకున్న మాట నిజమైనా, నీకు తెలీని మరో నిజం నన్ను నీకు అర్థాంతరంగా దూరం చేసింది.

# ప్రత్యేక తపాలా ముద్రలు

ఒక ఉత్తరానికి తపాలా బిళ్ళ ఎంత ముఖ్యమో, దానిమీద ముద్రించే తపాలాముద్రకుకూడా అంత ప్రాముఖ్యం ఉన్నది. సాధారణంగా ఈ తపాలా ముద్రలు గుండ్రంగా ఉండి, ఆ ఉత్తరం ఏ స్థలం నుండి ఏ తేదీన బట్వాడా చేయబడినదో తెలియ చేస్తాయి. ఇవి మామూలు తపాలా ముద్రలు. కాని కొన్ని సందర్భాలలో భారత తంతి, తపాలాశాఖ వారిచే ఉత్తరాల మీద రకరకాల తపాలా ముద్రలు వాడడం జరుగుతూంది. వీటినే 'ప్రత్యేక తపాలా ముద్రలు' అని అంటారు. వాడే సందర్భాన్ని బట్టి ఈ ప్రత్యేక తపాలా ముద్రలను రకరకాలుగా విభజించవచ్చు.

## ప్రత్యేక ప్రథమ దిన తపాలా ముద్రలు

ఇవి ఒక ప్రత్యేక తపాలా బిళ్ళ జారీ చేసే మొదటి రోజున మాత్రమే భారత తంతి, తపాలా శాఖ వారిచే ఉత్తరాల మీద వాడబడతాయి. ఇవి ఏ తపాలా బిళ్ళ విడుదలకై ఉద్దేశించారో ఆ తపాలా బిళ్ళ మీద మాత్రమే వాడతారు కాని, మరే ఇతర తపాలా బిళ్ళల పైనా వాడరు. కొన్ని సమయాల్లో ఈ తపాలా ముద్రలలో చిత్రం కూడా ఉంటుంది. 1978 ఫిబ్రవరి నెలలో ఢిల్లీలో జరిగిన 'థర్డ్ వరల్డ్ బుక్ ఫెయిర్' సందర్భంగా విడుదల చేసిన తపాలా బిళ్ళకు వాడిన ప్రత్యేక ప్రథమ దిన తపాలా ముద్రలో 'థర్డ్ వరల్డ్ బుక్ ఫెయిర్' అని ఆంగ్లం లోను, హిందీలోను వ్రాశారు. పుస్తకం చిత్రం కూడా ఉంది.

## ప్రదర్శన తపాలా ముద్రలు

వీటిని తపాలా బిళ్ళల ప్రదర్శన సమయాల్లో జారీ చేసిన ప్రత్యేక కవర్ల మీద వాడతారు. ఆ కవర్ల మీద ఏ తపాలా బిళ్ళనైనా ఉపయోగించవచ్చు. ఇంచుమించు అన్ని సందర్భాల్లో ఈ తపాలా ముద్రలు సచిత్రంగా ఉంటాయి.

## స్లోగన్ తపాలా ముద్రలు

ఈ రకం తపాలా ముద్రలు ఒక విషయం యొక్క ప్రాముఖ్యతను ప్రజల దృష్టికి తీసుకొని వచ్చే ఉద్దేశంతో తరచూ ఉత్తరాల మీద వాడటం జరుగుతూంది. 'ఛిల్డ్రన్స్ బై చాయిస్ అండ్ నాట్ బై చాన్స్' అని ఆంగ్లం లోను, హిందీలోను వ్రాసిన తపాలాముద్రకుటుంబసంక్షేమ ప్రాముఖ్యాన్ని తెలియజేరుస్తున్నది.

## ప్రకటన తపాలా ముద్రలు

ఒక విషయాన్ని గురించిన ప్రకటన కోసం వీటిని ఉత్తరాల మీద వాడతారు. 'ప్రైజు బాండ్లను కొనండి' (బై ప్రైజు బాండ్స్') అని ఆంగ్లంలో ఈ తపాలా ముద్రలు ఉత్తరాల మీద వాడటం జరిగింది.

## వినోద పర్యటన తపాలా ముద్రలు

ఈ తపాలా ముద్రలు వినోద యాత్రికులను ఆకర్షించడానికి ప్రవేశ పెట్టినట్టివి. ఇవి సచిత్రంగా ఉంటాయి.

భారత జాతీయ తపాలా బిళ్ళల ప్రదర్శనాలలో వాడిన ప్రత్యేక తపాలా-ముద్రలలో 1970 లో ఢిల్లీలోని అపురూపమైన చారిత్రక కట్టడాలు, 1975 లో కలకత్తా లోని విక్టోరియా మెమోరియల్, హౌరా బ్రిడ్జి ఉన్నాయి. అనేక రాష్ట్ర విభాగపు తపాలా బిళ్ళల ప్రదర్శనాలలో ఆయా ప్రదేశాల్లోని వినోద పర్యటనకు సంబంధించిన చిత్రాలు ఉన్న తపాలా ముద్రలు ఉన్నాయి. ఆయా ప్రదేశాలలో ఉన్న శిల్పకళా నిర్మాణాల చిత్రాలను చూపించే ప్రత్యేకమైన తపాలా ముద్రలను అజంతా, ఎల్లోరా, సాంచి, వరంగల్లు, కన్యాకుమారి, ఢిల్లీలలో ప్రతి రోజు ఉత్తరాల మీద వాడుతున్నారు. తిరుపతి, తంజావూరు, శబరిమలై, తిరుచిరాపల్లి, ఖజురహో, మహాబలిపురాలలో ఆయా స్థలాల లోని దేవాలయాలను చూపించే ప్రత్యేకమైన తపాలా ముద్రలను, కజిరంగా, ముదుమలై, వేడన్‌తాంగల్ లలో వన్యజంతువుల తపాలా ముద్రలను ఉత్తరాల మీద ప్రతి రోజూ వాడుతున్నారు.

బెంగుళూరు ఫిలాటెలిక్ బ్యూరోలో 1979 జనవరి 5 వ తేదీ నుండి ప్రతి రోజు ఉత్తరాల మీద వాడే తపాలా ముద్రలో ప్రఖ్యాతి గాంచిన విధాన సౌధం చిత్రం ఉంది. 1977 జనవరి 26 వ తేదీ నుండి బొంబాయిలోని ఇండియా ఫిలాటెలిక్ బ్యూరోలో ప్రతి రోజూ ఉత్తరాల మీద ఎలిఫెంటా గుహల లోని త్రిమూర్తి శిలాప్రతిమ చిత్రం ఉన్న తపాలా ముద్రను వాడుతున్నారు.

పశ్చిమ భారతావనికి ముఖద్వారమైన బొంబాయి నుండి సముద్రం మీదుగా ఒక గంట ప్రయాణం చేస్తే ఈ ఎలిఫెంటా గుహలను చేరవచ్చు. ఆరు, ఏడు శతాబ్దాల నాటి ఈ గుహల లోని త్రిమూర్తి శిలాప్రతిమ 21 అడుగుల ఎత్తుండి, మూడు ముఖాలు కలిగిన శివుని స్వరూపం. ఈ మూడు ముఖాలు సృష్టిని, వినాశనాన్ని, శక్తిని సూచిస్తాయి. ఇంతేకాక ఆ గుహలు అనేక ఇతర శిల్పాల మధ్య వివిధ రీతులలో ఉన్న శివ ప్రతిమలతో వినోద యాత్రికులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయి.

**డాక్టర్ నన్నపనేని మధుసూదన రావు**

---

నేను మా అక్కా బావల దగ్గర ఉండి చదువుకునేదాన్ని. నీకు తెలుసు కదూ! అక్క ఆసుపత్రిలో ఉన్నప్పుడు తాగి వచ్చిన బావ నన్ను ఒకనాడు సర్వనాశనం చేశాడు. మూరేళ్ళ నా బ్రతుకు ఆ విధంగా ఎట్టేట కలవడంతో పతనమై పోయిన నేను ప్రేమించిన నిన్ను మోసం చెయ్యలేక దూరంగా పారిపోయి వచ్చాను. నిజం తెలిస్తే నువ్వు నన్ను క్షమిస్తావని తెలుసు కానీ క్షమను భరించే శక్తి నాకు లేదు. అందుకే నువ్వు నన్ను అసహ్యించుకోవాలని అందిన ఆసరాతో దూరంగా పారిపోతున్నానని కూడా ఉత్తరం రాశాను.

ఆవేశంగా బయటకు వచ్చిన నేను ఒక సాలె గూడులో చిక్కుకుని వేశ్యనై పోయాను. చావాలని ప్రయత్నించిన నేను నావంటి మరో అభాగ్యురాలు అంత్య సమయంలో అందించిన పసికందుకు అమ్మనై ఆ విధంగా ఓడిపోయాను. నీ బిడ్డకు అమ్మను కావాలని కలలు కన్న నేను ఆ విధంగా అమ్మనై ఒళ్ళు అమ్ముకుంటూ బ్రతుకుతున్నాను. భర్త ఉన్నాడన్న భ్రమను కల్పించి కొద్దిపాటి రక్షణను పొందుతూ పతనం వైపు పరుగులు తీస్తున్నాను.

నువ్వైనా సుఖంగా ఉండాలని ఆరాటపడ్డ నేను నువ్వా పెళ్ళి చేసుకోలేదని తెలిసి బాధ పడ్డాను. దానికి కారణం నేను అయినందుకు మరింత పరితపించి పోయాను. నన్నెంతగానో ద్వేషించే నీ గుండె గుడిలో నాకున్న స్థానానికి చలించిపోయాను. అది చాలు భగవాన్ అంటూ సంబరపడ్డాను.

అందుకే నన్ను అనుభవించి నీ కసి తీర్చుకోవాలని వచ్చిన నీ వాలకాన్ని గమనించి ఆ విధంగా నువ్వు ఓడిపోయే పరిస్థితి కల్పించకూడదనుకున్నాను. అవును నానీ!

నేను పవిత్రురాలిగా ఉంటే నీ గెలుపుకీ ఒక అర్థం ఉండేది. కానీ నేను ఎప్పుడో పతనమయ్యానే! నన్ను అనుభవిస్తే నువ్వు మైల పడవూ! అప్పుడు నువ్వోడిపోయినట్టు కాదూ.

ఏమిటి? పతనంలో కూడా పాతివ్రత్యమా అని ఆశ్చర్య పోతున్నావా?

నానీ!

ఒక నిజం చెప్పనా! శారీరకంగా నేను పతనమైనా అప్పటికీ ఇప్పటికీ మానసికంగా నిన్నే పూజిస్తున్నా! అందుకే నువ్వోడిపోకుండా కాపాడుకుని నేను గెలిచాను.

నిజం! నేను జీవితంలో గెలిచిన క్షణాలు రెండే రెండు!

ఒకటి, నాశనమై పోయిన నేను నీకు భార్యను కాకుండా ఉండగలగడం.

రెండు—మైలపడిన ఈ దేహాన్ని నీకు దక్కకుండా చేయగలగడం.

నాకు తెలుసు. . .అయినా నువ్వు క్షమిస్తావని, నా దగ్గరకు పరుగెత్తుకు వస్తావని!

అందుకే మళ్ళీ మజిలీని మార్చేస్తున్నా!

ఉంటా

పూజకు పనికిరాని,

వసంత.'

'అప్పుడు నువ్వు తప్పించుకున్నా ఇప్పుడు నన్ను తప్పించుకు వెళ్ళలేవు వసంతా!' ఆవేశంగా బయటకు ఉరికాను.

★